# EL-Shaddai Full Gospel Church

## IMMANUEL FOUNDATION (Regd.)

Ponnapuram Colony, Nandyal - 518501

IMMANUEL FOUNDATION INDIA

## యేసు పొందిన దెబ్బల ద్వారా సమస్యల నుండియు, వ్యాధులనుండియు, శాపముల నుండియు విడుదల - 08

1) మీలో ఎవరైనా ఆర్థిక సమస్యలతో బాధపడుచున్నారా!
నజరేయుడైన యేసుక్రీస్తు నామములోనే ఆర్థిక సమస్యల నుండి మీరు విడుదల పొందుకుందురు గాక! ఆమేన్... 2వ కోరింథీ 8:9 ప్రకారము, మన ప్రభువైన యేసుక్రీస్తు కృప ద్వారా మీరు ధనవంతులవుదురు గాక! ఆమేన్...

2) మీలో ఎవరైనా ఇల్లు, పొలం, బంగారు తాకట్టులో పెట్టి విడిపించుకోలేక పోవుచున్నారా!
నజరేయుడైన యేసుక్రీస్తు నామంలోనే మీ ఇల్లు, పొలం, బంగారు తాకట్టు నుండి విడుదల పొందుకుందురు గాక! ఆమేన్...

3) మీలో ఎవరైనా సంతానము లేక దిగులుపడుచున్నారా!
అట్టివారు, యేసుక్రీస్తు పరిశుద్ధ నామంలో, ఆయన కృప ద్వారా సంతాన దీవెన పొందుకుందురు గాక! ఆమేన్...

4) మీలో ఎవరైన దీర్ఘకాల రోగముల చేత బాధపడుచున్నారా!
దీర్ఘకాలిక వ్యాధులైన °మైగ్రేన్ తలనొప్పి, °బిపి, °షుగర్, °హైపర్ ఎసిడిటీ, °జాయింట్ పెయిన్స్, °ఫిట్స్, °గ్యాస్ట్రిక్ ట్రబుల్, °సైనసైటిస్, °రక్తస్రావం సమస్యల నుండి నజరేయుడైన యేసు నామములో మీరు విడుదల పొందుకుందురు గాక! ఆమేన్...

5) మీలో ఎవరైనా మానసిక సంబంధమైన వ్యాధులతోనూ, ఒత్తిడిలతోనూ బాధపడుతున్నారా!
నజరేయుడైన యేసునామంలో మానసిక సంబంధమైన వ్యాధులనుండియు, ఒత్తిడిల నుండియు మీరు విడుదల పొందుకుందురు గాక! ఆమేన్...

6) ఎంత శ్రమించిన మీ చేతుల కష్టార్జితము మీకు దక్కడం లేదా!
యేసయ్య నామంలోనే మీ కష్టానికి తగిన ప్రతిఫలం మీరు పొందుకుందురు గాక! ఆమేన్...
కీర్తన 128:2 ప్రకారము యేసు నామంలో "నిశ్చయముగా నీవు నీ చేతుల కష్టార్జితము ననుభవించెదవు". ఆమేన్.

7) వయస్సు మీరిపోతున్న యవనస్తులకు, జరగవలసిన సమయంలో
వివాహ శుభకార్యం జరగడంలేదని తల్లిదండ్రులు దిగులుపడుతున్నారా!
అలాంటి యవ్వన బిడ్డలకు వివాహ శుభకార్యం సరియైన సమయంలో
యేసు దయాలో, యేసు నామములో జరుగును గాక! ఆమేన్..

8) వ్యాపారంలో, కుటుంబంలో, పరిచర్యలో, సామాజిక సేవలో
అభివృద్ధి లేదని బాధపడుచున్నారా!
రోషముగలిగిన యెహోవా నామంలో మీ వ్యాపారం, కుటుంబం,
పరిచర్య, సామాజిక సేవ అభివృద్ధి చెందును గాక! ఆమేన్...

9) మీలో ఎవరైనా, ఇల్లు కొనుక్కోవాలని, కట్టుకోవాలని కట్టలేకపోతున్నారా?
యేసు నామంలో మీరు ఇల్లు కట్టుకుందురు గాక! ఆమేన్..
యేసు నామములో గృహ దీవెన పొందుకుందురుగాక. ఆమేన్..

10) ఎంత ప్రయత్నించినా ఉద్యోగం దొరకడం లేదా!
యేసు నామంలో మీరు ఉద్యోగం పొందుకుందురు గాక! ఆమేన్...
మీ ఉద్యోగ ప్రయత్నములను ప్రభువైన యేసు సఫలపరచును గాక! ఆమేన్...

11) మీలో ఎవరైనా మరణకరమైన రోగములతో కృంగిపోవుచున్నారా!
నజరేయుడైన యేసు నామంలో మీరు ఆ మరణకరమైన రోగములనుండియు,
వ్యాధులనుండియు, విడుదల పొందుకుందురు గాక! ఆమేన్..
యెషయా 53:5లో వ్రాయబడిన ప్రకారము
"యేసు పొందిన దెబ్బలచేత మనకు స్వస్థత కలుగుచున్నది". ఆమేన్.

12) మీలో ఎవరైన సమాధానం లేక అశాంతితో కుమిలిపోవుచున్నారా!
సమాధానకర్తకు అధిపతియగు యేసు నామంలో మీకు సమాధానం
కలుగును గాక! ఆమేన్...

13) మీలో ఎవరైనా భయంకరమైన వ్యసనాలతో బాధపడుతున్నారా!
ఇప్పుడే, మీరు ఆ భయంకరమైన వ్యసనాలనుండి పరిశుద్ధుడైన యేసుక్రీస్తు
నామములో విముక్తి పొందుకుందురు గాక! ఆమేన్...

14) మీలో ఎవరైన ధూమపానం, మద్యపానం, పాన్ పరాగ్, గుట్కాలు,
జూదం, మొబైల్ ఫోన్ బానిసత్వం నుండి విడుదల పొందలేకపోతున్నారా?
అట్టివారికి యేసయ్య నామంలో మద్యపానం, ధూమపానం, పాన్ పరాగ్
గుట్కాలు, జూదం, మొబైల్ ఫోన్ బానిసత్వం నుండి విడుదల
పొందుకొందురు గాక! ఆమేన్...

15) గర్భము నిలబడకుండా తరచు గర్భస్రావంతో ఎవరైనా స్త్రీలు
బాధపడుచున్నారా!
అలాంటి వారు "స్వస్థపరచు యేసయ్య నామంలోనే"
స్వస్థత పొందుకుందురు గాక! ఆమేన్... యేసు రక్తమే జయం.

16) మీలో భార్యాభర్తలైన వారు ఎప్పుడు మనస్పర్థలతోను,
గొడవలతోను సతమతమౌతున్నారా?
అలాంటివారు ఇప్పుడే నజరేయుడైన యేసు నామంలో
శాంతిసమాధానాలు పొందుకుందురు గాక! ఆమేన్...
మీ కుటుంబంలో పనిచేస్తున్న సాతానుశక్తులు, దురాత్మశక్తులు
యేసు నామంలో బంధించబడును గాక. ఆమేన్.

17) మీలో ఎవరికైనా మారుమనస్సు, రక్షణానందములేక చింతించుచున్నారా!
యేసు చిందించిన పరిశుద్ధ రక్తము ద్వారాను, ఆయన కృప ద్వారాను
మీరు రక్షణానందమును, మారుమనస్సును పొందుకుందురు గాక! ఆమేన్..

18) మీలో ఎవరైనా పాపములో, శాపములో కొట్టుమిట్టాడుతున్నారా?
అయితే, యేసుక్రీస్తు రక్తప్రోక్షణ ద్వారా ఇప్పుడే మీరు పాపమునుండియు,
శాపంనుండియు విడుదల పొందుకొందురు గాక! ఆమేన్..

19) నాలుగు తరములుగా, శాపం మిమ్ములను వెంబడించుచున్నదా?
అయితే, సృష్టికర్తయైన యేసయ్య నామంలో ఆయన సిలువ ద్వారా
మీరు శాపం నుండి విముక్తి పొందుకొందురు గాక! ఆమేన్...

20) మీలో ఎవరైనా దురాత్మశక్తులతోను, చేతబడిశక్తులతోను
పీడించబడుచున్నారా!
యేసు నామంలోనే సాతానుశక్తుల నుండియు, దురాత్మశక్తుల నుండియు,
చేతబడిశక్తుల నుండియు మీకు విడుదల కలుగును గాక! ఆమేన్....
మార్కు 16:17లో "నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు" అని
యేసు చెప్పిన మాటనుబట్టి దయ్యముల నుండి విడుదల కలుగును గాక!

21) మీలో ఎవరికైనా తరచుగా ఆక్సిడెంట్లు జరుగుచున్నవా?
అలాగైతే, నజరేయుడైన యేసు నామంలో ఇకపై ఎటువంటి
ఆక్సిడెంట్లు మీకు జరగకుండా ఉండును గాక! ఆమేన్...

22) మీ కుటుంబంలో ఎక్కువమంది అకాలముగా మరణించుచున్నారా!
అలాగైతే, యేసు నామంలో ఇకనుండి మీ కుటుంబ సభ్యులందరూ
అకాలమరణముల నుండి తప్పించబడి సంపూర్ణ ఆయుష్ కలిగి
జీవించుదురు గాక! ఆమెన్...

23) మీరు ఏ తప్పు చేయకపోయినా మాటిమాటికి అవమానించబడుతున్నారా!
అలాంటివారు, క్రీస్తుయేసు దయగలలలో, కృపలో అవమానములనుండి
విడుదల పొందుకుందురు గాక! ఆమెన్...

24) చదువుకునే వారిలో ఎవరైనా పరీక్షలలో విజయం సాధించలేక
తరచూ ఫెయిల్ అవుతున్నారా!
అట్టివారు జ్ఞానం పొందుకొని, జ్ఞానమునకు ఊటయైన యేసు క్రీస్తు
నామంలో పరీక్షలలో విజయం పొందుకుందురు గాక! ఆమేన్..

25) మీలో ఎవరైనా చర్మవ్యాధులతో బాధపడుతున్నారా!
యేసయ్య పరిశుద్ధ నామంలో ఆయన రక్తము ద్వారా
మీరు చర్మవ్యాధుల నుండి స్వస్థత పొందుకుందురు గాక! ఆమేన్..

26) మీలో ఎవరైనా జీవితంలో ఎలా కొనసాగాలో, ఎలాంటి నిర్ణయాలు
తీసుకోవాలో, అసలు మీ గురి ఏంటో? అర్థం కాక దిగులుపడుతున్నారా!
అలాంటి వారు యేసయ్య నామంలో దేవుని సంకల్పం తెలుసుకుని,
యేసయ్య నామములోనే గురియొద్దకు చేరుదురు గాక! ఆమేన్...

27) మీలో ఎవరికైనా పొలం సమృద్ధిగా పండక నష్టపోతున్నారా!
అలాంటివారి పొలం - పంట నజరేయుడైన యేసు నామంలో
సమృద్ధిగా పండును గాక! ఆమేన్...
ఆదికాండము 26:12 లో ఇస్సాకు నూరంతల ఫలము పొందుకొనినట్లు;
మీరును, విత్తనము వేసి నూరంతల ఫలము పొందుకుందురుగాక! ఆమేన్..

28) మీ పాడి - పశువులు అభివృద్ధి చెందడం లేదా!
యేసుక్రీస్తు పరిశుద్ధ నామంలో మీ పాడి - పశువులు అభివృద్ధి
చెందును గాక! ఆమేన్...
ఆదికాండము 26:14 లో ఇస్సాకు యొక్క పశువులు ఆశీర్వదించబడినట్లుగా
మీ పాడి పశువులు కూడా ఆశీర్వదించబడును గాక! ఆమేన్...

29) పశువులు తరచుగా తెగుళ్ళతో చనిపోతున్నాయా!
అయితే, యేసు నామంలో మీ పశువుల మీద ఉన్న తెగుళ్లు, యేసు రక్తము
ద్వారా తొలగిపోయి, అవి ఆరోగ్యంగా ఉండును గాక! ఆమేన్...

30) మీరు న్యాయంగా లోన్లు అప్లై చేసినా, ఆ లోన్లు సాంక్షన్ కావడం లేదా!
అయితే, నజరేయుడైన యేసు నామములో అడ్డంకులన్నీ తొలగిపోయి
మీరు అప్లై చేసిన లోన్లు మీకు సాంక్షన్ అవును గాక! ఆమేన్..

31) మీలో ఎవరైనా కోర్టు కేసులతో సతమతమౌతూ బాధపడుతున్నారా!
యేసయ్య నామంలో మీ కోర్టు కేసులలో మీరు విజయం పొందుకుందురు
గాక! ఆమేన్... నీతిమంతులకు న్యాయం జరిగించు యేసయ్యకు
స్తోత్రములు.

32) మీలో ఎవరికైన వాహనములు అవసరమైయుండికూడా
వాహనములు కొనుగోలు చేయలేకపోతున్నారా!
యేసు నామంలో మీరు వాహనములు కొనుగోలు చేయుటకు
దేవుడు సహాయంచేయను గాక! ఆమేన్...

33) మీలో ఎవరైనా ఆత్మీయంగా ఫలించలేక  వేసారిపోతున్నారా!
పరిశుద్ధుడైన యేసుక్రీస్తు నామంలో మీ ఆత్మీయ జీవితం ఫలించును గాక!
ఆమేన్.... గలతీ 5:22లో వ్రాయబడిన ప్రకారము ప్రేమ, సంతోషం,
సమాధానం, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము,
సాత్వికము, ఆశానిగ్రహము, కలిగియుందురు గాక! ఆమేన్....

34) మీరు మంచి చేయాలనుకుంటే? అది మీకు కీడుగా పరిగణించబడుతున్నదా!
అలాగైతే ఇప్పటినుండి నజరేయుడైన యేసు నామంలో మీరు
చేయాలనుకున్న ప్రతి మంచిపని సఫలమగును గాక! ఆమేన్..

35) మీలో ఎవరైనా అనవసరమైన భయములతో ఆందోళన చెందుతున్నారా!
అలాంటివారు, ఇప్పుడే యేసు నామంలో ప్రతి యొక్క భయము నుండియు,
ఆందోళన నుండియు విడుదల పొందుకుందురు గాక! ఆమేన్..

36) మీలో ఎవరైనా వంశ-పారం-పర్య రోగములతో అవస్థపడుచున్నారా!
అయితే, మీరు ఇప్పుడే యేసు నామంలో ప్రతి విధమైన వంశ - పారం - పర్య
రోగములనుండి విడుదల పొందుకొందురు గాక! ఆమేన్...

37) మీలో ఎవరికైనా జరిగిన నష్టాలే, మళ్ళీ మళ్ళీ జరుగుతున్నాయా!
రోషము కలిగిన యేసయ్య నామంలో ఇకపై అటువంటి నష్టాలు
జరుగకుండా ఉండును గాక! ఆమేన్..
మీ కుటుంబములు సమృద్ధి దీవెనలతో అభివృద్ధి చెందును గాక! ఆమేన్..

38) మీలో ఎవరైనా ఇతరుల చేత మాటిమాటికి మోసపోతున్నారా!
అయితే, ఇక నుండి ఎన్నటికీ యేసయ్య నామములో
మీరు మోసపోకుండా ఉందురు గాక! ఆమేన్...

39) మీరు అనేక కుటుంబ సమస్యలతో,
అపవాది బంధకాలతో సొమ్మసిల్లిపోయి ఉన్నారా!
అలాంటివారు ఈరోజే నజరేయుడైన యేసు నామంలో ప్రతి విధమైన
కుటుంబసమస్యల నుండియు, అపవాది బంధకముల నుండియు
విడుదల పొందుకుందురు గాక! ఆమేన్... ఆమేన్....

40) మీ కుటుంబములు ఆనంద కుటుంబములుగా, యధార్థత కలిగిన కుటుంబములుగా, క్రీస్తు శిరస్సుగా ఉండే కుటుంబములుగా, సమాధాన కుటుంబములుగా, అనేకులకు మాదిరికరమైన కుటుంబములుగా యేసు నామంలో దీవించబడుదురు గాక! ఆమేన్...

41) చేర వచ్చిన వారిలో గాని, వారి బంధువులలో గాని,
వారి రక్తసంబంధీకులలో గాని, ఎవరికైనా కిడ్నీ ఫంక్షనింగ్ గాని, లివర్ ఫంక్షనింగ్ గాని, హార్ట్ ఫంక్షనింగ్ గాని సరిగా లేక అస్వస్థతకు గురియై బాధపడుచున్నారా!
యెషయా 54:8 లో వ్రాయబడిన ప్రకారము
"నిత్యమైన కృపతో నీకు వాత్సల్యం చూపుదును" అని నీ విమోచకుడగు యెహోవా సెలవిచ్చుచున్నాడు, అన్న వాక్యం ద్వారా
నజరేయుడైన యేసు నామంలో ప్రతి కిడ్నీ, లివర్, హార్ట్ ఫంక్షనింగ్ నార్మల్ గా పనిచేయును గాక! ఆమేన్...

42) ఇక్కడ చేరవచ్చిన వారిలో గాని, వారి కుటుంబ సభ్యులలో గాని ఎవరైనా జాండీస్, మలేరియా, టైఫాయిడ్, థైరాయిడ్, రక్తహీనత మరియు అనేక సమస్యలతోను, వ్యాధులతోను, ఇన్ఫెక్షన్లతోను బాధపడుతున్నారా!
యేసు నామంలో ఈ జ్వరములనన్నింటి నుండియు, ఇన్ఫెక్షన్లన్నిటి నుండియు, సమస్యలన్నింటి నుండియు మీకు విడుదల కలుగును గాక! ఆమేన్

43) ప్రమాదవశాత్తు విరిగిన ఎముకలు సరిగా అతుకకపోవుటను బట్టి ఎవరైనా నొప్పి చేత బాధపడుతున్నారా!
అట్లయిన యెడల యేసు పొందిన గాయముల ద్వార మీ ఎముకలకు ఆరోగ్యమును, సత్తువయు, శక్తియును కలుగును గాక!
ఎముకలను బాధించే ప్రతి విధమైన ఇన్ఫెక్షన్ల నుండి యేసు నామంలోనే ఇప్పుడే మీరు విడుదల పొందుకొని, స్వస్థతను పొందుకుందురు గాక! ఆమేన్...

44) మీలో ఎవరైనా కండరాల నొప్పులతోను, కీళ్ల నొప్పులతోను, స్పాండిలైటిస్ సమస్యలతోను, సయాటికా సమస్యలతోను, మెడిమల నొప్పులతోను, వేరికోస్ వేన్స్ (Varicose Veins) సమస్యలతోను బాధపడుతున్నారా!
యేసునామంలో, యేసు పొందిన గాయముల ద్వారానే
మీకు స్వస్థత కలుగును గాక! ఆమేన్...

సమకూర్పు:
దైవజనులు డా.. ఇమ్మానుయేలు సన్నిధి, ఎల్లద్దాయి.